తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

# శ్రీ వేంకటేశ్వర కేంద్ర గ్రంథాలయం మరియు పరిశోధనా కేంద్రం

## ఒక విజ్ఞప్తి

**విద్యే సౌందర్యం** **విద్యే దైవం**

1993లో తిరుమల తిరుపతి దేవస్థానముల వజ్రోత్సవ సందర్భంగా తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర కేంద్ర గ్రంథాలయం మరియు పరిశోధనా కేంద్రం నెలకొల్పబడింది. భాగవతాంకితంగా ఈ పవిత్ర పరిశోధనా కేంద్రానికి శ్రీకారం చుట్టబడింది. ప్రాచీన ఆధునిక వాస్తు శిల్ప ప్రమాణాల రీత్యా అతి విశాలమైన భవనం ఈ గ్రంథాలయం మరియు పరిశోధనా కేంద్రంకై నిర్మింపబడింది. ఇదో గ్రంథ రత్నాకరం. ప్రాచీనుల ఉత్తమ ఆలోచనా విధానాలను ఆవిష్కరించేందుకు, అందరికీ పంచేందుకు అలభ్యమైన వివిధ భాషలకు చెందిన దాదాపు 40 వేల గ్రంథాలు, వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, శాస్త్రాలు, భగవద్గీత ఇలా ఎన్నో గ్రంథాలు ఈ గ్రంథాలయంలో పదిలపరచబడ్డాయి.

శ్రీ వేంకటేశ్వర కేంద్ర గ్రంథాలయం మరియు పరిశోధనా కేంద్రం సనాతనధర్మం, తత్త్వశాస్త్రం, సంగీతం, భారతీయ సంస్కృతి మొదలైన విషయాలమీద పరిశోధన చేయుటానికి చక్కని అవకాశం కలిగిస్తుంది. అంతేకాక అలభ్యంగాను, అముద్రితంగాను వున్న భారతీయ తత్త్వశాస్త్ర గ్రంథాలను, సంస్కృత మూల గ్రంథాలను వాటి అనువాదాలను ప్రచురించాలని ఆశయం. ముద్రణా విభాగం కూడ ఏర్పాటు చేసుకోవటానికి ప్రయత్నం జరుగుతోంది. ఈ గ్రంథాలయాన్ని భారతీయ సంస్కృతీ ఆలయంగా, ప్రముఖ పరిశోధనా కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే మా ఆశయం. ఈ భారీ పథకం పూర్తవటానికి అందరి సహాయ సహకారాలు ఎంతో అవసరం.

ఈ బృహత్తర కార్యానికి ప్రజలు, సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ఇతోధికంగా పుస్తకాల రూపంలో కాని, ధనరూపంలో గాని సహాయం అంద చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. వ్యక్తులు, సంస్థలు తమ వద్ద వున్న విలువైన భారతీయ తత్త్వ శాస్త్ర గ్రంథాలను ఈ గ్రంథాలయానికి బహుమతిగా ఇవ్వవచ్చు.

దయతో మీ విరాళాలను పుస్తకాల రూపంలోగాని, ధనరూపంలో-- డిమాండు డ్రాఫ్టుద్వారా ''ఆఫీసరు ఆన్ స్పెషల్ డ్యూటి, శ్రీవేంకటేశ్వర కేంద్ర గ్రంథాలయం మరియు పరిశోధనా కేంద్రం, తిరుపతి--517 502 ఆంధ్రప్రదేశ్'' వారికి పంపండి.

విద్య సౌందర్యాన్ని ఇస్తుంది! అది ఎవ్వరు దోచుకోలేని అపార ధనాగారం! విద్యవల్ల కీర్తి, సంపద, ఆనందం లభిస్తాయి! విద్య గురువులకు గురువు! అన్య ప్రదేశాల్లో విద్య బంధువులా సహాయం చేస్తుంది! పాలకులవద్ద గౌరవం లభించేలా చేస్తుంది! విద్యలేని వాడు వింత పశువు!!

--భర్తృహరి